క్లుప్తంగా

జీవామృతం తయారీపై అవగాహన



జీవామృతం తయారీని వివరిస్తున్న సిబ్బంది

కంచిలి: ప్రకృతి వ్యవసాయ విధానంతో రైతులకు మేలుజరుగుతోందని మండల యాంకర్ టి.శివానందం పేర్కొన్నారు. గోకర్ణపురం యూనిట్ జె.నారాయణపురం గ్రామంలో జీవామృతం తయారీ విధానంపై రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. తయారు చేసేందుకు ఉపయోగించే సిమెంటు కుండీలను పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ ఎంటీ సూర్యనారాయణ, యశోద, ఐసీఆర్పీలు చిట్టిబాబు, రేవతి, శిరీష పాల్గొన్నారు.

వైఎస్సార్ చేయూతపై అవగాహన



మాట్లాడుతున్న ప్రసాదరావు

మందస: మేజరు పంచాయతీ మందసలో బుధవారం వైఎస్సార్ చేయూత పథకంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఏపీఎం గొడబ ప్రసాదరావు మాట్లాడుతూ.. చేయూత పథకం ద్వారా నాలుగు విడతల్లో ఒక్కొక్కరికీ రూ.75 వేలు ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. ఈ నిధులను జీవనోపాధులలో పెట్టుబడిగా పెట్టి ఆర్థిక సుస్థిరతను సాధించుకోవాలన్నారు. డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వీవోఏలు నాగమణి, నీరజ, గాయత్రి, శోభ, శారద, వీవో అధ్యక్షురాలు మీనా,చేయూత లబ్ధిదారులు పాల్గొన్నారు.

తక్షణ సాయం అందజేత



సాయాన్ని అందజేస్తున్న దృశ్యం

కవిటి: జగతి బడ్డవీధికి చెందిన పొల్లాయి కృష్ణారావు ఇటీవల మృతి చెందారు. దీంతో నామినీగా ఉన్న అతని భార్య పొల్లాయి జయమ్మకు వైఎస్సార్ బీమా కింద తక్షణ సాయంగా రూ. పది వేలు మంజూరైంది. ఈ మొత్తాన్ని సర్పంచ్ పూడి వరప్రసాద్ మృతుని భార్య జయమ్మకు బుధవారం అందజేశారు. రెండో విడతలో రూ.90 వేలును లబ్ధిదారు బ్యాంకు ఖాతాకు జమవుతాయని వెల్ఫేర్ అసిస్టెంట్ దున్న లోకనాథం చెప్పారు. గ్రామవలంటీర్ లక్ష్మోజి శాంతి, సచివాలయ కన్వీనర్ పొల్లాయి మన్మథరావు పాల్గొన్నారు.

చిన్నారులకు వ్యాక్సినేషన్



చిన్నారికి టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి గాంధీనగర్ సచివాలయంలో బుధవారం చిన్నపిల్లలకు ప్రత్యేక వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. వెంకటాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఉన్న కాశీబుగ్గ పరిసర ప్రాంతాలకు చెందిన ఐదేళ్లలోపు చిన్నారులు 32 మందికి వ్యాధి నిరోధక టీకాలను వేశారు. ఏఎన్ఎం కద్దాల ఇందిరమ్మ, సచివాలయ అడ్మిన్ లావణ్యకుమార్, వెల్ఫేర్ అధికారి వరిచెర్ల రాజశేఖర్, జగదీష్, ఆశ కార్యకర్తలు లావణ్య, రజనీకుమారి, జ్యోతి పాల్గొన్నారు.

ఘనంగా కాపువీధి వినాయక నిమజ్జనం



నిమజ్జనానికి తరలివెళ్తున్న 20 అడుగుల గణనాథుడు

కాశీబుగ్గ: పలాస కాపువీధిలో ఇప్పటి వరకూ పూజ లు అందుకున్న వినాయకుడు గంగమ్మ ఒడికి బుధవారం చేరాడు. ఈ సందర్భంగా నిమజ్జనోత్సవాన్ని ఉత్సవ కమిటీ సభ్యులు ఉత్సాహంగా చేపట్టారు. సుమారు నాలుగు లక్షల రూపాయలతో భారీ సెట్టింగ్ వేసి కోల్‌కత్తా కళాకారులతో సుమారు 20 అడుగుల ఎత్తుగల వినాయ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అన్నదానం, సాంస్కృతిక కార్యక్రమాలకు మహిళలు, యువకులు, స్థానిక పెద్దలు, వ్యాపారులు సహాయ సహకారాలు అందించారు. పలాస నుంచి కాశీబుగ్గ కేటి రోడ్డులో జరిపిన ఊరేగింపును చూసేందుకు స్థానికులు పెద్దఎత్తున తరలివచ్చారు. తర్లాకోట వద్ద ఉన్న సాగరంలో విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

ప్రజారోగ్యానికి ప్రాధాన్యం

ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని ప్రజాప్రతినిధులు, అధికారులు అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు బుధవారం పలు గ్రామాల్లో నిర్వహించగా ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. వందలాది మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.



వజ్రపుకొత్తూరు రూరల్: ఎం.గడూరులో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు



సంతబొమ్మాళి: హెచ్ఎన్‌పేటలో రోగులకు మందులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



పలాస: చినంచలలో వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ఉచితంగా మందులు ఇచ్చారు



గతంలో జ్వరం వచ్చినా వైద్యం కోసం ఇచ్ఛాపురం, బరంపురం వెళ్లే వాళ్లం. వారం రోజుల క్రితం నర్సులు, వలంటీర్లు మా ఇంటికి వచ్చి అందరికీ వైద్య పరీక్షలు చేశారు. ఈ రోజు పెద్ద డాక్టర్లు వచ్చి ఉచితంగా పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. మాకు చాలా సంతోషంగా ఉంది. నా వయస్సు దాదాపు 70 సంవత్సరాలు అవుతోంది. కానీ ఇప్పటివరకు ఏ ప్రభుత్వం మా ఊరు వచ్చి ఇటువంటి వైద్య పరీక్షలు చేయలేదు.

– దక్కత గౌరమ్మ, లొద్దపుట్టి, ఇచ్ఛాపురం మండలం



ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, సమన్వయకర్త పిరియా సాయిరాజ్



మందస: నర్సింగపురంలో రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు



కవిటిలో గర్భిణులకు కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, సమన్వయకర్త పిరియా సాయిరాజ్



కోటబొమ్మాళి: శ్రీజగన్నాథపురం శిబిరంలో పౌష్టికాహార ప్రదర్శనలో ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



టెక్కలి:పోలవరంలో కళ్లద్దాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్



టెక్కలి: పోలవరం వైద్య శిబిరంలో అధికారులతో మాట్లాడుతున్న సమన్వయకర్త దువ్వాడ వాణి, కేంద్రమాజీ మంత్రి డాక్టర్ కిల్లి కృపారాణి



సోంపేట: మాకన్నపురంలో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

నేడు ఎర్రగోవిందపుట్టుగలో జగనన్న సురక్ష శిబిరం



ఇచ్ఛాపురం: పాఠశాల ఆవరణలో శిబిరం కోసం చేసిన ఏర్పాట్లు

కవిటి: కవిటి-3 సచివాలయం పరిధి బెలగాం పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో ఎర్రగోవింద పుట్టుగ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం జగనన్న సురక్ష వైద్యశిబిరం నిర్వహించనున్నట్టు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మాదిన కృష్ణారావు తెలిపారు. ప్రజలంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మున్సిపాలిటీ పరిధిలో..

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధి పంజావీధి ప్రాథమిక పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని గురువారం నిర్వహించనున్నారు. 5, 6, 7, 8, 9, 10, 11, 12, 13, 14,15 వార్డుల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్‌కమిషనర్ ఎన్.రమేష్ సూచించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- గొల్లూరులో 'గడప గడపకు మన ప్రభుత్వం'

సోంపేట: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడం ప్రభుత్వ ధ్యేయమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. గొల్లూరు, ఉప్పలాం పంచాయతీల పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను తెలియజేయడంతోపాటు నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారికి చర్యలు చేపట్టారు. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి అండగా నిలవాలని స్థానికులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మన దాస్, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బతకల మోహనరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, సర్పంచ్‌లు బట్టి మాధవరావు, పిన్నింటి ఈశ్వరరావు, శిలగాన భాస్కరరావు, నాగం భాస్కరరావు, పొందూరు గున్నయ్య, తామాడ పద్మావతి, ఎంపీటీసీ సభ్యులు పాడుగు కామేష్, ఝాన్సీ, పార్టీ నాయకులు మూల గోపాలకృష్ణ, వెదుళ్ల జయరాం, వెదుళ్ల తిరుపతి, ఎస్.పాపారావు. ఎం.సిసింద్రీ, వెదుళ్ల మాధవరావు, రేఖరావు, కామరాజు, తాతారావు,పున్నారావు, బైపల్లి రామారావు పాల్గొన్నారు.



బ్రోచర్లను అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ

అర్హతే ప్రామాణికంగా సంక్షేమం చేరువ

- గడప గడపకు మన ప్రభుత్వం'లో సమన్వయకర్త దువ్వాడ వాణి

టెక్కలి: అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి నేరుగా ఇంటికే సంక్షేమ పథకాలు ఇచ్చామని.. అందుకే ఈ రోజు ధైర్యంగా ప్రజల వద్దకు వెళ్తున్నామని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. భగవాన్‌పురం, చింతలగార గ్రామాల్లో బుధవారం 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గడచిన నాలుగున్నరేళ్ల పాలనలో ఆయా గ్రామాల్లో ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాల లబ్ధిని తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలో కొత్తగా మంచినీటి కుళాయి పాయింట్లు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆట్ల సరోజనమ్మ, మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ సత్తారు సత్యం, నాయకులు దువ్వాడ హైందవి, మోహన్, పార్టీ మండల అధ్యక్షుడు బి.హరి, సర్పంచ్‌లు జి.మోహన్‌రెడ్డి, కె.కామేష్, ఎస్.బాలకృష్ణ, బి.రాకేష్, పి.సిమ్మన్న, కె.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.



భగవాన్‌పురం గ్రామంలో బ్రోచర్లను అందజేస్తున్న దువ్వాడ వాణి

విత్తనోత్పత్తిపై అవగాహన ఉండాలి

సోంపేట: నాణ్యమైన విత్తనాలు తయారు చేసుకోవడానికి రైతులకు అవగాహన ఉండాలని వ్యవసాయాధికారులు సూచించారు. బారువ గ్రామంలో ఖరీఫ్‌లో సాగవుతున్న వరి పొలాలను బుధవారం పరిశీలించారు. అనంతరం రైతుభరోసా కేంద్రంలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకం కింద వరి విత్తనోత్పత్తిపై జిల్లా వ్యవసాయ వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సి.హెచ్.వెంకటరావు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విత్తనోత్పత్తిలో మెలకువలు, కేళీల నివారణ, సమగ్ర ఎరువుల యాజమాన్యం, సమగ్ర సస్యరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు కె.జగన్‌మోహనరావు, వ్యవసాయాధికారులు సూర్యకుమారి, బి.నర్సింహమూర్తి, సర్పంచ్ యర్ర రజనీ, వైస్ఎంపీపీ గురాల శ్రీను పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలన దేశానికే అదర్శం

ఇచ్ఛాపురం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సుపరిపాలన దేశానికే అదర్శమని ఎమ్మెల్సీ నర్తు రామారావు, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. మశాఖపురం గ్రామంలో రూ. 7.50 లక్షల ఉపాధి హామీ, ఐసీడీఎస్ నిధులతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం, లొద్దపుట్టి పంచాయతీ పరిధి జగన్నాథపురంలో రూ.4.50 లక్షల జెడ్పీ, ఎంపీపీ నిధులతో నిర్మించిన ప్రయాణికుల విశ్రాంతి భవనాలను బుధవారం ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, పైల దేవదాస్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర యాదవ్, సర్పంచ్‌లు ఆశి సులోచన రెడ్డి, ఎంపీటీసీ పిట్ట హేమలత, వైస్ ఎంపీపీ దువ్వు వివేకానంద రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

టెక్కలి: జై జగన్.. జై జై జగన్ అని టెక్కలిలో ఆటో డ్రైవర్లు నినాదాలు చేశారు. వాహనమిత్ర లబ్ధిదారులంతా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫ్లెక్సీలకు బుధవారం పాలాభిషేకం చేసి ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక వైఎస్సార్ జంక్షన్ సమీపంలోని కనకదుర్గా ఆటో యూనియన్‌కు చెందిన వాహనమిత్ర లబ్ధిదారులు హాజరై సీఎం జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటామన్నారు యూనియన్ నాయకులు పి.రమణ, కె.జగన్, కె.చిన్నారావు, జి.షణ్ముఖరావు పాల్గొన్నారు.



సీఎం జగన్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న ఆటో డ్రైవర్లు

టి.శాసనాంలో జెడ్పీ చైర్‌పర్సన్ పల్లెనిద్ర



పల్లెనిద్రలో పిరియా విజయ

సోంపేట: టి.శాసనాం గ్రామంలో జిల్లా పరిషత్ పిరియా విజయ, నియోజకవర్గ సమన్వయకర్త సాయిరాజ్ రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమాలు బుధవారం రాత్రి నిర్వహించారు. రచ్చబండ కార్యక్రమంలో గ్రామ మహిళలతో కలిసి పోయి వారి కష్టసుఖాలు తెలుసుకుని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు.

రాయితీల ప్రకటనపై హర్షం

కాశీబుగ్గ: ఆర్టీసీ బస్సులో ప్రయాణించే 60 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు చార్జీలపై 25 శాతం రాయితీ కల్పించడంపై ఏపీ రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ పలాస యూనిట్ ఉపాధ్యక్షుడు డాక్టర్ కుమార్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. పలాసలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వయోవృద్ధుల ఫిర్యాదులపై చర్యలు, వైద్యంపై రాష్ట్ర కౌన్సిల్ తొలి సమావేశం జరపడం, 14567 టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేసిన ప్రభుత్వాన్ని అభినందించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

వన్యప్రాణులను సంరక్షించాలి

మందస: మందస పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అటవీశాఖ ఆధ్వర్యంలో బుధవారం వన్యప్రాణి వారోత్సవాలు జరిగాయి. ఫారెస్ట్ రేంజ్ అధికారి ఎ.మురళీకృష్ణనాయుడు, డిప్యూటీ రేంజ్ అధికారి ఐ.రాము, ప్రిన్సిపాల్ చింతాడ శరత్‌బాబు మాట్లాడుతూ.. వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యతన్నారు. అటవీ చట్టాలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. వన్యప్రాణుల నుంచి ప్రమాదం, నష్టం వాటిల్లితే తక్షణమే అటవీశాఖాధికారులకు తెలియజేయాలని కోరారు. తూర్పు కనుమల్లో ఎన్నో అరుదైన ప్రాణులున్నాయన్నాయని, వాటిని సంరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏబీఎం మార్పు కృష్ణమోహన్, ఎన్ఎస్ఎస్ పీవోలు గురుగుబెల్లి రమణమూర్తి, బొడ్డు ప్రవీణ్‌కుమార్, ఎఫ్‌బీవో టి.వెంకటేశ్వరరావు, దుర్గాదేవి, పోలయ్య, వినీల, సురేష్, బాబురావు పాల్గొన్నారు.



కార్యక్రమంలో అటవీశాఖాధికారులు

రాష్ట్రస్థాయి పోటీలకు నగరంపల్లి విద్యార్థి

వజ్రపుకొత్తూరు రూరల్: నగరంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఎం.కృపానంద్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యాడు. గత నెల 29న శ్రీకాకుళంలో నిర్వహించిన జిల్లాస్థాయి ఎంపిక క్రీడల్లో ట్రిపుల్ జంప్‌లో మొదటి స్థానం, లాంగ్ జంప్‌లో ద్వితీయ స్థానం, వంద మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానంలో నిలిచారు. క్రీడల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన కృపానంద్‌కు పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు అప్పలస్వామి చేతుల మీదగా క్రీడా దుస్తులు అందజేసి అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీఈటీ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు కణితి సూర్యనారాయణ, తలగాపు మోహన్, బి.చంద్రశేఖర్, కె.ప్రసాద్ ఉన్నారు.



కృపానంద్‌కు క్రీడా దుస్తులు అందజేస్తున్న హెచ్ఎం అప్పలస్వామి

సంక్షిప్తంగా...

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

పలాస: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ఎంపీడీవో ఎస్.రమేస్‌నాయుడు అన్నారు. చినంచల గ్రామ సచివాలయం వద్ద వివిధ రకాల మొక్కలను గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాలరావు ఆధ్వర్యంలో బుధవారం నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొక్కల ప్రాధాన్యతను వివరించారు. రెంటికోట పీహెచ్‌సీ అధికారి కె.సునీల్‌కుమార్, డాక్టరు ప్రశాంతి, ఈవోపీఆర్డీ మెట్ట వైకుంఠరావు, విజయ్‌కుమార్, మధు పాల్గొన్నారు.

వై నీడ్ ఏపీ సీఎం సర్వే పక్కాగా చేపట్టాలి

కోటబొమ్మాళి: వై నీడ్ ఏపీ సీఎం సర్వేను పక్కాగా నిర్వహించాలని టెక్కలి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. కోటబొమ్మాళిలోని రెడ్డి కల్యాణ మండలంలో జేసీఎస్ ఇన్‌చార్జిలు, కన్వీనర్లు, గృహసారథులతో సర్వేపై సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ పాలనకు, చంద్రబాబు పాలనకు తేడా, హామీల అమలు, అభివృద్ధి, సంక్షేమం వంటి అంశాలపై క్షుణ్ణంగా సర్వే చేపట్టాలని కోరారు. త్వరలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు వెల్లడించారు. వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, దుక్క రోజారాణి, పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళి, వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ దుంగ శిమ్మన్న, మండల పార్టీ కన్వీనర్ నూక సత్యరాజ్, సర్పంచ్‌లు రాంపాత్రుని సావిత్రి, సుందరి జనార్దన, కాళ్ల సంజీవరావు, ఎస్.వి.రమణ, ఎంపీటీసీ సభ్యులు చుక్క లోకేష్, పి.సత్యం, జేసీఎస్ మండల ఇన్‌చార్జి జి.గభూషణరావు, కన్వీనర్లు తర్ర కామినాయుడు, బి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన

పలాస: బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు క్రీడల్లో ప్రతిభను కనబరిచారు. అండర్ -17 విభాగంలో పి.యజ్ఞం, ఖోఖోలో పి.పుష్పావతి రాష్ట్రస్థాయి టెన్నీ కాయిట్ పోటీలకు అర్హత సాధించారు. వీరికి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు చెల్లూరి పద్మలోచనం శిక్షణ అందించారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభినందించారు. ప్రధానోపాధ్యాయులు కొర్ల వైకుంఠరావు, కొయ్యల శ్రీనివాసరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

సోంపేట: మామిడిపల్లి పంచాయతీ పరిధిలో సీసీ రహదారి, సామాజిక భవనం, శ్మశానవాటికలో మండపం నిర్మాణంతోపాటు పలు అభివృద్ధి పనులకు ఎంపీపీ నిమ్మన దాస్ బుధవారం భూమిపూజ చేశారు. మౌలిక వసతుల కల్పనతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ సందర్భంగా జగనన్న భూరక్ష శాశ్వత భూమి హక్కుపత్రాలు పంపిణీ చేశారు. సర్పంచ్ పాతిన శేషగిరి, ఎంపీటీసీ సభ్యుడు దున్న మాధవరావు, ఉపసర్పంచ్ దుర్యోధన, పార్టీ నాయకులు జి.తాతారావు, జి.లింగరాజు, సాహుకారి జానకీరామయ్య ఉన్నారు.

సాయిరాజ్ పరామర్శ

ఇచ్ఛాపురం: పురపాలకసంఘం పరిధి అమీన్‌సాహెబ్‌పేటకు చెందిన సాలిన యశోదమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆమె కుటుంబ సభ్యులను ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ బుధవారం పరామర్శించారు. ఆయన వెంట కంచిలి ఎంపీపీ పైల దేవదాస్, మున్సిపల్ సచివాలయాల జేఏసీ కన్వీనర్ సాలిన ఫిల్లి, నాయకులు కాళ్ల సత్యం, చాట్ల తులసీదాస్‌రెడ్డి ఉన్నారు.

శ్రమదానంతో జంగిల్ క్లియరెన్స్

కాశీబుగ్గ: మున్సిపాలిటీ మూడోవార్డు పెంటిపద్ర గ్రామం నుంచి పాతజాతీయ రహదారి వరకు యువకులు శ్రమదానంతో జంగిల్ క్లియరెన్స్ పనులను బుధవారం చేపట్టారు. కౌన్సిలర్ సవర సోమేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ రాంబాబు ఆధ్వర్యంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను తొలగించారు. కార్యక్రమంలో సవర రాయుడు, సవర రమణ, బోగేష్, ఆదినారాయణ, శేఖర్, జోగారావు, ధనుంజయ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ధర్నా

టెక్కలి: సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు టెక్కలి ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేశారు. సీఐటీయూ నాయకులు సీహెచ్ అమ్మన్నాయుడు, హెచ్.ఈశ్వరరావు, ఎస్.షణ్ముఖరావు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆదిలక్ష్మి, పద్మావతి, రమాదేవి, మల్లేశ్వరి, కృష్ణవేణి, అన్నపూర్ణ పాల్గొన్నారు.